

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | నవంబర్ 25 2023 | www.navatelangana.com

అవిశ్రాంత పోరాటం..
దక్కని ఇంటి స్థలం

- రాజ్యం మారినా పేదల బతుకులు దుర్భరం
- 60 గజాల స్థలానికి తప్పని ఆరాటం
- భూ పోరాటంలో వెలికి తీసిన భూములు సర్కారు చేతుల్లోనే ..
- మంచాల మండలంలో భూ పోరాట ఇతివృత్తం



ఇందిరమ్మ రాజ్యం మారింది.. ప్రత్యేక రాష్ట్ర సాధన చిరకాల కల నెరవేరింది. సొంత గూడు కల నెరవేరుతుందన్న ఆశ తొమ్మిదేండ్లు అయినా పట్టింపులేదు. స్వరాజ్యంలోనూ ఇండ్ల స్థలాలకు ఆరాటమే. గత ప్రభుత్వాల్లో కబ్జాలకు గురైన వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను సీపీఐ(ఎం) వెలికి తీసింది. ఆ భూపోరాటల్లో వేలాదిగా తరలి వస్తున్న పేదలకు ఇండ్లే కట్టిస్తుంటే జాగలెందుకని హేళన చేసింది. ఆ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనైనా తమ కల నెరవేరుతుందనుకున్నారు. అదీ నేటికీ 60 గజాల స్థలానికి నోచుకోలేదు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీసీ ప్రధానిగా ఉన్నా బీసీలకు న్యాయం జరగలేదు



- దేశవ్యాప్తంగా 16 లక్షల ఉద్యోగాలు రాలేదు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య

8లో...

6 గ్యారంటీల పేరుతో
కాంగ్రెస్ మోసం

- కర్నాటకలో అమలు చేయలేదు
- తెలంగాణలో ఎలా సాధ్యం
- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ ఐదు గ్యారంటీలతో కర్నాటక ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. శుక్రవారం కందుకూరు మండలంలోని నేదునూరు, దాసర్లపల్లి, సాయి రెడ్డి గూడ, ముచ్చర్ల, దెబ్బడగుడా, కందుకూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి కర్ణాటక ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే ప్రజలకు నరకం చూపి స్తున్నారని ఆరోపించారు. కర్నాటకలో ఫెయిల్యూర్ మోడల్‌ను మెడలో వేసుకుని తెలంగాణకు వస్తున్నారని అన్నారు. తెలంగాణలో చేపట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం కర్నాటక మోడల్ అమలు చేస్తామని చెప్తుంటే నవ్వొస్తుందని



మిగతా 2లో...

భారీగా నగదు పట్టివేత

- బషీరాబాద్‌లో రూ.44 లక్షలు, కందుకూరులో రూ.35లక్షలు
- నగదు సీజ్, పలువురి అరెస్టు

వార్త మెయిన్ పేజీలో...

ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ కృషి

వార్త మెయిన్ పేజీలో...

- రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమ్మద్ అలీ
- చేవెళ్లలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

పోరాడే ఎర్రజెండా అభ్యర్థులకే కార్మికుల మద్దతు

- కార్మికోద్యమాలకు సీపీఐ(ఎం) వెన్నంటి నిలిచింది
- 19 స్థానాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి
- కార్మిక వ్యతిరేక పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జయలక్ష్మి
- ఇబ్రహీంపట్నంలో మీడియా సమావేశం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కార్మికుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పోరాడుతున్న ఎర్రజెండా పార్టీల అభ్యర్థులకే రాష్ట్రంలోని కార్మికుల మద్దతు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జయలక్ష్మి తెలిపారు. కార్మిక ఉద్యమాలకు సీపీఐ(ఎం) వెన్నంటి నిలిచిందని గుర్తు చేశారు. కార్మికోద్యమాలకు బాసటగా నిలుస్తున్న ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పోటీ చేస్తున్న 19 స్థానాల్లో సీపీఐ(ఎం), ఇతర స్థానాల్లో పోటీ చేస్తున్న సీపీఐ, సీపీఐ(ఎంఎల్) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఆ పార్టీలకు బాసటగా నిలవాలని సూచించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నర హరి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య పోటీ చేస్తున్నారన్నారు. ఆయనకు మద్దతుగా సీఐటీయూ నాయకత్వం ప్రచారం చేస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) గెలవాలన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో 1కోటీ 20లక్షల మంది కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు లాభాన్ని కలిగించే విధానాలను వేగంగా అమలు చేస్తుందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపీలు బడా పారిశ్రామిక వేత్తలేనన్నారు. వారి కోసమే అనేక సంస్థలు నడుపుతున్నారన్నారు.

మిగతా 2లో...

6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం





(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ నేతలు గెలిచేవరకు ఒక్క ఛాన్స్ చెప్పి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కబుర్లు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు ముందుగా తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేసి చూపిస్తే బాగుంటుం దని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు డబ్బు సంచులో గెలవాలని చూస్తున్నారని, వారి ప్రయత్నా లను ప్రజలు వమ్ము చేస్తారని చెప్పారు. తన వెనుక ఉన్న ప్రజా బలం, బలగం ముందు వారి ఆటలు సాగవని అన్నారు. ప్రస్తుతం జరుగుతు న్న ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసు కోవాలని కోరారు. అన్నివర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. తనను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మన్నే జయేందర్, కందుకూరు సొసైటీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యులు తెలకమర్రి నర్సింహా, సర్పంచులు కాసుల రామకృష్ణారెడ్డి, పోలేమోని బాలమణీ అశో క్, మహేష్,, ఇంజామూరి రామకృష్ణారెడ్డి, రజిత ప్రవీణ్ నాయక్, ఎంపీటీసీ తాండ్ర ఇందిరా దేవేందర్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి శ్రీనివాస్‌నాయక్, రమాకాంత్‌రెడ్డి బహిష్కరణ

● జిల్లా కార్యదర్శి కాకడిగల్ల భాస్కర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సీపీఐ(ఎం) మంచాల మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్‌నాయక్, చీదేడ్ గ్రామ సర్పంచ్ రమాకాంత్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

పోరాడే ఎర్రజెండా అభ్యర్థులకే కార్మికుల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

వారి లబ్ధికోసమే ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కష్టజీవులను మోసం చేసిందన్నారు. పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. కార్మిక మంత్రి కూడా బడాపెట్టుబడిదారుడేనని విమర్శించారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు లేదన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న రూ.2వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ రంగాల్లో రెండు లక్షల మంది ఉన్న పర్మినెంట్ చేయడం లేదన్నారు. విద్య, వైద్యం, ఇరిగేషన్, రెవెన్యూ రంగంల్లోని కార్మికులను పట్టించుకోవడేలని విమర్శించారు. వీరికి రూ.3వేల నుంచి రూ.15వేల వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారన్నారు. ఆశా, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు, ఐకేపీలో పనిచేస్తున్న ఉద్యోగులు రూ.5000 లోపు వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక పార్టీలన్నారు. వాటిని ఓడించాలని పిలుపునిచ్చారు. 19 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇతర ప్రాంతాల్లో పోటీ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ భావజాలం కలిగిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని పి.యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, బ్రహ్మయ్య కిషన్, జిల్లా కోశాధికారి కవిత, జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, ఎల్లేశ, ఈ.నర్సింహా, బుగ్గ రాములు, మండల నాయకులు చందునాయక్ పాల్గొన్నారు.



అవిశ్రాంత పోరాటం.. దక్కని ఇంటి స్థలం

నేటికీ ప్రభుత్వం వైపు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కోసం ఆ పేదలు ఎదురు చూస్తున్నారు. నిల్వ నీడలేక, ఉండడానికి జాగలేక అల్లాడుతున్నారు. అన్యాక్రాంతమవు తున్న ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్రభుత్వానికి అప్పగించిన భూములను పేదలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి మన సొప్ప లేదు. కొన్ని గ్రామాలకు చెందిన భూముల్లో పట్టా సర్టిఫికెట్లు సిద్ధం చేసినా వాటిని పంపిణీ చేయలేదు. మరికొన్ని గ్రామాల్లో పట్టాలు సిద్ధం చేయాల్సి ఉంది. అందుకు పభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. ఇబ్రహీంపట్నం డివిజన్‌లో అన్యాక్రాంతమవుతున్న వందల ఎకరాలు ప్రభుత్వ భూములను ఉవ్వెత్తున ఎగసిన భూపోరాటాల ద్వారా బహిర్గతం చేశారు. వాటిని పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుంది. కానీ పాలకపార్టీ ఎమ్మెల్యేలు, పోటీచేస్తున్న కాంగ్రెస్ కూడా ఏనాడే పేదల పక్షాన నిలవలేదు. కానీ పోటీ చేస్తూ వారి ఓట్లను దండుకునేందుకు వస్తుంది. సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది. కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చే అభ్యర్థులు, అవకాశం ఉన్నా పట్టించుకోని పాలకపక్షానికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరుతున్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వందలాది మంది నిల్వ నీడలేని పేదలకు ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండా నాయకత్వంలో గుడిసెలు వేశారు. ధర్నాలు, రాస్తారోకోలు, నిరహార దీక్షలు, ప్రజాదర్బార్‌ల ముట్టడి, వినతులు సమర్పించినా ప్రభుత్వానికి కనీస కరుణ లేదు. పేదల సొంతింటి కల నెరవేరలేదు. తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా వెనకాడలేదు. జానెడు జాగ కోసం కదిలేది లేదని ఆ సందర్భంగా పేదలు ఆందోళనలు నిర్వహించారు. కానీ ప్రభుత్వం వారికి ఇంటి స్థలం ఇవ్వకపోగా వేల మందిపై కేసులు చేసింది.

మంచాల మండలంలో కాగజ్‌ఘట్‌లోని 22/4 సర్వేనంబర్‌లో నాలుగెకరాల్లో భూమిలో పేదలకు గుడిసెలు వేసుకున్నారు. ఆ పోరాటం ఫలితంగా 22ఇండ్లను ప్రభుత్వం కట్టించారు. ఇంకా ప్రభుత్వం భూమి ఉంది. ఇక్కడ కొందరు వేరే సర్వే నంబర్లు వేసి విక్రయిస్తే, సీపీఐ(ఎం) అడ్డుకుంది. అనేక మంది అర్హులున్నారు. వారికి ఇండ్ల స్థలాలు లేని పేదలున్నారు. వారికి ఇవ్వాల్సి ఉంది. ఇండ్ల స్థలాలు ఇవ్వకపోగా ప్రభుత్వం ఆ సందర్భంగా ఆరుగురు నాయకులపై కేసులు పెట్టింది. లింగంపల్లిలోని మనోహరబాద్‌లో ఇండ్ల స్థలాల కోసం పేదలు గుడిసెలు వేశారు. ఇండ్ల స్థలాల పట్టాలు సిద్ధం చేసినా కార్యాలయంలోనే మగ్గుతున్నాయి. ఆగాపల్లిలో సర్వే నంబర్ 118లో రెండెకరాల భూమిలో సర్వే చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన అధికారులు మినకుండిపోయారు. ప్రస్తుతం ఆ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జాకు పాల్పడుతున్నారు. ఆరుట్లలో సర్వేనంబర్ 1058లో రెండెకరాల భూమిలో ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు పంపిణీ చేసినా నేటికీ కబ్జాలు చూపలేదు. ఆరు గ్రామాల్లో నిర్వహించిన ఇండ్ల స్థలాల భూపోరాటంలో పేదలకు నిద్రహారాలు మాని ప్రభుత్వాధికారులకు ముచెమటలు పట్టించారు. ఈ పోరాటంలో సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన కేసులు పేదల్లో ఆగ్రహం తెప్పించిన సంఘటనలూ ఉన్నాయి.

నన్ను గెలిపిస్తే ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తా



పేదలకు ఎర్రజెండా నీడన అక్రమించిన ప్రభుత్వ భూముల్లో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి. నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్ల స్థలాల పోరాటం సీపీఐ(ఎం) నిర్వహించింది. అన్యాక్రాంతమవుతున్న భూములను వెలికి తీసింది. సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, పేదలపై కేసులు నమోదు చేసింది ప్రభుత్వం. ఎర్రజెండా నీడన పేదలు గుడిసెలు వేసుకున్నారు. కానీ వారికి నేటికీ పట్టాలు ఇవ్వలేదు. అనేక రూ పాల్లో ప్రభుత్వానికి పేదలు విన్నవిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనాలి. నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తా.

– సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలి

● ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలింగ్ కేంద్రాల్లో 27వ తేదీ లోపు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం పోలింగ్ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై నియోజకవర్గ, మండల పర్యవేక్షణ, పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతో పాటు లైటింగ్, ఫ్యాన్, ర్యాంప్, రెగ్యులర్ నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్, తాగునీరు, టెంటు, ఫర్నిచర్‌ను సమకూర్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా, పోలింగ్ స్టేషన్ నుండి మొదలుకొని జిల్లా స్థాయి ఎన్నికల అధికారి వరకు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

28 సాయంత్రం 5 గంటలలోపు ప్రచారాలు నిలిపివేయాలి

ఈ నెల 28 సాయంత్రం 5 గంటల లోపు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారాలను పూర్తిగా నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రచార కార్యక్రమాలు ముగిసిన అనంతరం హెూటల్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లను తనిఖీ చేసి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను గుర్తించి నియోజకవర్గానికి నుండి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో గల చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది కొరత లేకుండా పకడ్బందీగా నిఘా ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

29న ఈవీఎం, వివి ప్యాట్స్ పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రిని తీసుకువెళ్లిన సిబ్బంది తమ పోలింగ్ కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల ఓట్ల వివరాలను చూసుకోవాలని అదేవిధంగా ప్రతి సమాచారాన్ని రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈనెల 30 తేదీన నిర్వహించే పోలింగ్ విధులకు సిబ్బంది ఉదయం 5 గంటల లోపు కేంద్రంలో ఉండాలని కలెక్టర్ తెలిపారు. 6 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టి 30 నిమిషాల్లో పూర్తి చేయాలన్నారు. మాక్ పోలింగ్ అనంతరం సి.ఆర్.సి (క్లోజ్ రిజల్ట్ క్లియర్) చేయాలని కలెక్టర్ తెలిపారు. సీయు లో మెమోరీ డిలీట్ చేయడంతో పాటు వివి ప్యాట్ లోని స్లిప్పులను తీసివేసి బ్లాక్ కవర్లో సీల్ చేసే ప్రక్రియను ఉదయం 7 గంటల లోపు పూర్తి చేసి మాక్ పోల్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీపీఓ అరుణ్ కుమార్, పంచాయత్ రాజ్ ఇఇ ఉమేష్, అడిషనల్ డీఆర్డీఓ స్టెవేన్ నీల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో పత్తి సేకరణ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో పత్తి మద్దత్తు ధర తెలిపే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ వానాకాలం సీజన్ 'ఏ" గ్రేడ్ పత్తి క్వింటాల్‌కు రూ.7020 , మామూలు బి గ్రేడ్ రకానికి రూ.6,920 చొప్పున మద్దతు ధర చెల్లిస్తామన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, బాగా ఆరబెట్టిన పత్తిని జీన్నింగ్ మిల్లులకు తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. పత్తి కొనుగొలుకు జిల్లాలో 14 పత్తి కొనుగోలు కేంద్రాలను జీన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే వి కారాబాద్, తాండూర్, మర్పల్లి, ధరూర్, కొడం గల్, కోటిపల్లి లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు ప్రారంభించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 97 మంది పత్తి రైతుల నుండి 171.58 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని, వారికి అవస రమైన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజుముదిరాజ్ జన్మదిన వేడుకలు

● హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-శంషాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మండల పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చురుకైన యువ నాయకుడు మరింత ముందుకు ఎదగాలని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయన సతీమణి నీరటి తన్వి రాజు ముదిరాజ్, గుండాల విశ్వనాథం, ఆర్.గణేష్ గుప్తా ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, నీలం మోహన్, వివిధ గ్రామాల సర్పంచులు దేవిక జగన్‌గౌడ్, వట్టెల సతీష్ కుమార్, దేవరకొండ రమేష్, నీలా నాయక్, మంచాల రాణిరవి, బొమ్మ దవణాకర్ గౌడ్, కె.చంద్రారెడ్డి, రామ్నాథ్, ఎస్. శ్రీనివాస్, ప్రభు సాగర్, నీరటి మహేష్, నీరటి శేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలి



కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత చాగంటి శ్రీనివాస్

నవతెలంగాణ-మహేశ్వరం

విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకుని చదువులో రాణించాలని ఇంపార్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ ,కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత చాగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంఖాల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్ మెంట్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదివిన విషయాలను గుర్తుపెట్టుకునే విధంగా విద్యార్థులకు సింపుల్ టెక్నిక్ వివరించారు. పరీక్షలకు వెళ్లేముందు విద్యార్థులు ఎటువంటి టెన్షన్ లేకుండా ఉండే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, పూర్వ విద్యార్థి రాచూరి శ్రీనివాస్ గుప్తా, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ పట్టణంలో సీఎం కేసీఆర్ గురువారం జరిగిన ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్‌ను గెలిపిస్తే దళితులందరికీ దళితబంధు ఇస్తామని హామీనివ్వడంతో శుక్రవారం మండల కేంద్రంలోనీ బస్‌స్టాండ్ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో రైతు బంధు మండల అధ్యక్షులు ఖాజా పాషా క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | నవంబర్ 25 2023 | www.navatelangana.com

' అభివృద్ధిని చూసి ఆదరించండి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి, జర్నలిస్ట్ కాలనీలలోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపల్ చైర్మన్ రేఖ యాదగిరి, గ్రంథాలయ చైర్మన్ నిరుడి గణేష్ ముదిరాజ, బూత్ కమిటీ సభ్యులు, బూత్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నల్లవెల్లిలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తు కు ఓటు వేయాలని శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. అనంతరం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో అందుతున్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్యగౌడ్, పాలకూర్ల లక్ష్మీపతిగౌడ్, శంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని రవి గౌడ్, సమద్, కూన శ్రీరాములు, కమలాకర్, అక్బర్, కైసర్, గడ్డం శేఖర్, మహేందర్, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుల చేరికలు

- కాంగ్రెస్ నుంచి కొనసాగుతున్న వలసల పర్వం
- తాండూరులో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డిని గెలిపిస్తాం



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా యువకులు, కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ నాయ కులు బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలోని యాలాల, తాండూరు పట్టణం 17 వార్డు, తాండూరు మండలం సిరిగిరిపేట్ యువకులు శుక్రవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోనే తాండూరుకు భవిష్యత్ ఉందన్నారు.

'దళితులకు దళితబంధు భరోసా'



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు ఒకే విడతలో దళితబంధు దళితులకు అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కుర్వ శ్రీశైలం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ దళిత కుటుంబాలు అందరూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయ్యాలి

- పేదల అభివృద్ధిని మరిచిన పార్టీలను ఓడించాలి
- ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) శ్రేణులు









నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నల్లవెల్లి, యాచారం, చౌదరిపల్లి, మొండి గౌరెల్లి, మొఘుల్లవంపు, నల్లవెల్లి, మంతన్‌గౌరెల్లి, మేడిపల్లి, నానక్ నగర్, కుర్మిద్ధ గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. పేదల పక్షాన నిలిచే ఎర్రజెండా సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు మొదటి ప్రాధాన్యతో ఓట్లు వేసి, మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని ఓటర్లను కోరారు. ఎర్రజెండాను పేద ప్రజలంతా మరువద్దని వారు ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు తావు, జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య, మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు, అమీర్పేట మల్లేష్, పిరటి వెంకటయ్య, ఎంజే వినోద్‌కుమార్, నాయకులు పి. సత్యం, చల్ల నరసింహ, మస్కు అరుణ, పుష్ప, జంగయ్య, యాదగిరి, ఎం గణేష్, జంగయ్య, ఎం రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య
- కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ తదితరులు

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురుతుందని జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని పాతమాల్‌లో బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ నాలుగోసారి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విజయకేతనం ఎగురవేస్తారని తెలిపారు. నియోజకవర్గంలో గులాబీ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. ప్రజలంతా ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్, కల్లూరి శివ, పోలే శివ, సాయిలు, చిన్నోళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం



- సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు మిర్జాగూడ సర్పంచ్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మిర్జా గూడ, మేఖాన్‌గడ్డ ఇంద్రరెడ్డి నగర్ గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి కాలే యాదయ్యను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే, మరింత అభివృద్ధి చేస్తారని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి, వై, ప్రవీణ్‌కుమార్, ఒగ్గు అంజయ్య, ఒగ్గు మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పేదలకు ఇండ్లు, రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వాన్ని ఓడించాలి

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేయ్యాలని పిలుపు : ఉపసర్పంచ్ కావలి జగన్
- కొత్తపల్లిలో సీపీఐ(ఎం) నాయకుల ఇంటింటికీ ప్రచారం



ఇంటింటి ప్రచారంలో సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-యాచారం

పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వనీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు, ఉపసర్పంచ్ కావలి జగన్ అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ఓట్లు వేసి గెలిపించాలని నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన సీపీఐ(ఎం) అధికారం ఉన్నా, లేకున్నా పోరాటం చేస్తుందన్నారు. గతంలో ఎర్రజెండా ఎంతోమంది పేదలకు ఇండ్ల జాగాలు పంచిపెట్టిన ఘన చరిత్ర సీపీఐ(ఎం)కే ఉందని గుర్తు చేశారు. ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ, సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఎర్రజెండాను మరువద్దని కోరారు. మరోసారి ఇబ్రహీంపట్నంలో సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు మొదటిప్రాధన్యతో ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కంబాళ్లపల్లి కృష్ణ, పోలే పెద్ద శివ, కృష్ణ, జంగయ్య మొగులయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శనివారం | నవంబర్ 25 2023 | www.navatelangana.com

పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నేటి నుంచి డిసెంబర్ 7 తేదీ వరకూ సెలవులు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

జిల్లాలో శాసనసభ ఎన్నికలు నిర్వహిస్తున్నందున పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 25 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు సెలవులు ప్రకటిస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండాఈ విషయాన్ని గమనించాలని సూచించారు. తిరిగి డిసెంబర్ 8వ తేదీన యధావిధిగా మార్కెట్ యార్డును పున:ప్రారంభిస్తామని తెలిపారు.



అంజన్న గెలుపు తథ్యం

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం నాయక్
- ఇముల్ నర్వాలో బీఆర్ఎస్ ఆధ్వర్యలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ గెలుపు తథ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు లింగం నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం ఇముల్ నర్వ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

- మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మల్లేశం
- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-బంట్వారం

సీఎం కేసీఆర్ వికారాబాద్ పట్టణంలో జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ' లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని దళితులందరికీ ఒకే సారి దళిత బంధు పథకం వర్తింపజేస్తామని ఇచ్చిన హామీనిచ్చారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకంతో దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ గుర్తుంచుకుని, కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణలో గులాబీ జెండా ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు సిరంపురం అనంతయ్య, ఎర్ర అనంతి, శాంత్ కుమార్, కార్యకర్తలు బామండ్లపల్లీ ప్రవీణ్, మందమీది శివకుమార్, శ్రీకాంత్,నగేష్, బసంత్, శివకుమార్, అనిల్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి..





- తాండూరు బిడ్డనైనా నన్ను ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి మోసపోవద్దనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని 10,11,12 వార్డుల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలన్నీ దొంగ హామీలేనని విమర్శించారు. తాండూరు పట్టణంలో ఆదర్శవంత ప్రాంతంగా సాయిపూర్‌ను తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. కాలుష్యరహిత ప్రాంతంగా తాండూరును తీర్చిదిద్దిన ఘనత మీ బిడ్డ రోహిత్ రెడ్డిదేనన్నారు. వందశాతం భగీరథ నీళ్లతో, ఫ్లడ్ లైట్‌ల వెలుగులలో సాయిపూర్ ప్రాంతమంతా అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, నిరుపేదలందరికీ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. మన సంక్షేమ పథకాలు రెట్టింపు కావాలంటే, కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను హాట్రిక్ సీఎంగా చేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అలాగే మునుపెన్నడూలేని విధంగా ఏకంగా రూ.1680 కోట్లతో తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మీ బిడ్డ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పటోళ్ల దీప, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వీణా శ్రీనివాస్‌చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటోళ్ల నర్సింహులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులతో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య

- మతోన్మాద బీజేపీని ఓడించండి
- లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య

నవతెలంగాణ-దోమ

ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు, కార్మిక వర్గానికి, రైతులకు, విద్యార్థులకు అండగా నిలబడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించేందుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య ప్రజలను కోరారు. దోమ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్నీ పార్టీల నాయకులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలిచ్చి, అమలు చేయడం లేదని విమర్శించారు. పాలకులు ప్రజల కీలక సమస్యలు పరిష్కరించకుండా దాటావేస్తున్నారని దుయ్యబట్టారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల తరుపున నిలబడి వారి సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తుందని చెప్పారు. పరిగి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీజేపీ మతోన్మాదం పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దోమ మండలంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, సాగుభూమి సమస్యలు, ధరణి వంటి, రైతుల, మహిళాల, వికలాంగుల, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేసిన సీపీఐ(ఎం) అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎహ్.సత్తయ్య, రఘురామ్, లాలప్ప, శివ, రాంచెంద్రయ్య, రమేష్, సాయిబాబు, మహేష్ పాల్గొన్నారు.



ఓటు హక్కుపై ప్రజలకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతిక సారధి వారు ఓటు హక్కు దాని ప్రాముఖ్యత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు పాటలు పాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక సారధి జిల్లా కోర్డనేటర్ వెూత్కుపల్లి సంజీవ మాట్లాడుతూ ఓటును నోటుకు అమూకోవద్దనీ ఓటు హక్కు కలిగిన వారు అందరూ ఓటు వేయాలన్నారు. ఓటు అనే ఆయుధంతో ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ నెల 30 తేదీన ఓటు వేసిన తర్వాతనే తమ పనులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, శ్రీనివాస్, వెంకట్రాములు, అర్చన, సైదమ్మ, సంధ్య, అనుబాయ్, ఆర్పి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ ప్రజలకు ఒకే విడతలో దళితబంధు

- హర్షం వ్యక్తం చేస్తున్న నాగారం గ్రామ దళితులు

నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని నాగారం గ్రామంలో వికారాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం వికారాబాద్ ప్రజలకు ఒకే విడతలో ఇస్తా ప్రకటించడంపై నాగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ దళిత నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ శ్వేత నరోత్తంరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాగారం గ్రామాధ్యక్షులు కరీం, సీనియర్ నాయకులు శ్రీధర్‌గౌడ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వినోద్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి గ్రామంలో భారీ మెజార్టీ ఇచ్చి మెతుకు ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం

- బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించండి
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య


కుమ్మరిగూడ గ్రామంలో మాట్లాడుతున్న కాలె యాదయ్య



నవతెలంగాణ-షాబాద్

అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నరెడ్లగూడెం, కుమ్మరిగూడెం, సంకేపల్లిగూడెం, పోలారం, సీతారాంపూర్, పోతుగల్, లక్ష్మారావుగూడెం, తిమ్మారెడ్డిగూడెం, ఏట్లఎర్రవల్లి, మక్తగూడెం, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ఆయనకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ముఖ్యంగా డప్పు వాయిద్యాల మధ్య ర్యాలీ నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నుదిటిన విజయ తిలకం పెట్టారు. బీఆర్ఎస్ గుర్తు కారు గుర్తుకు ఓటువేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు 70 ఏండ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్పా.. ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలిస్తూ మోస గించడమే వారి లక్ష్యమన్నారు. గత పాలకులు షూరిటీ ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారని, ఏ కొందరికో ప్రభుత్వ పథకాలు దక్కేవని విమర్శించారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే ప్రతి లబ్దిదారుడికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరు ఏ రంగంలో స్థిరపడాలనుకుంటే వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అలాంటి అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసిఆర్‌కు బాసటగా నిలిచారనీ రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం దళితుబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. రాబోయే తొమ్మిదేండ్లలో రాష్ట్రంలోని దళితులందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి తమ స్వలాభం కోసం లేనిపోని, పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దళితుబంధు అనేది ప్రతి ఒక్కరికీ అందుతుందని, ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. మరోవైపు ఇండ్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజలను తప్పు దోవ పట్టించాలనుకుంటే అది ఎవరి వల్లా కాదన్నారు. అధికారం మీద తప్ప కాంగ్రెస్ పార్టీకి రైతులపై గానీ వ్యవసాయంపై ప్రేమ లేదని, కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, సర్పంచ్లు అర్చన సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్. నర్సింహారెడ్డి, కవిత, జయమ్మ సుదర్శన్, పుష్పమ్మ, జంగయ్య, కృష్ణగౌడ్, లింగం. శ్రీనివాస్‌గౌడ్, పోనమోని కేతన రమేష్ యాదవ్, కుమ్మరి దర్శన్, పాండురంగారెడ్డి, అనిత, శ్రీనివాస్ గౌడ్, రాములు, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింలు. రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, దర్శన్, నాయకులు రాజే - ందర్‌రెడ్డి, రమేష్ యాదవ్, యాదయ్య పాండు, చంద్రశేఖర్‌గుప్తా, ప్రతాపడ్డి, శివకుమార్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వస్తే కారు చీకట్లే..

- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్
- మల్లాపూర్ తండాలో ఇంటింటి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రాష్ట్రంలో కారు చీకట్లు ఏర్పడతాయని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం మల్లాపూర్ తండా పరిధిలోని రాగ్యా తండాలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి బిఆర్ఎస్ పార్టీ అభివద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇటు షాద్నగర్లో జరిగిన అభివద్ధి గురించి వివరించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 29న జరిగే షాద్నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో అభివద్ధికి చిహ్నామైన కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజన్న మరోసారి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు లోబ్య నాయక్, నాయకులు మోహన్ నాయక్, కిషన్ నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై భీంభరత్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి పామేన జ్యోతి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి భీంభరతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి పామేన జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మైనార్టీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. నవంబర్ 30వ తేదీన చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మైబుబ్ హుస్సేన్, నిజాం, సమీ, సమ్మె దిన్, అజ్మత్, యూసుఫ్, వసీం భాయ్, కాజా, తదితరులు పాల్గొన్నారు.





ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై చేరికలు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- కర్కల్‌పహాడ్‌లో సుంకిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్

సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్ గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి తదితరుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పనిచేసి కసిరెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, నాయకులు కరుణాకర్, కృష్ణయ్య, ఎగిరిశెట్టి శ్రీను, శివరాజ్, జలాలొద్దీన్, రాజు, యాదగిరి, స్కైలాబ్, ఆంజనేయులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై శుక్రవారం మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ తలారి సత్యనారాయణ, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల జంగయ్య, రహితుల్లా తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వారిని మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చిక్కుడు గుండాలు, లోహిత్ రెడ్డి, మాధవరెడ్డి, యాదగిరి, సోమరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మూడోసారి గెలిపిస్తాయి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్
- అత్తాపూర్ లో రోడ్ షో
- ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే





నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో మూడోసారి సీఎం కేసీఆర్ గెలవడానికి కారణం అవుతాయని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం రాత్రి అత్తాపూర్‌లో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క కరెంటు సమస్యను కూడా పరిష్కరించ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ దశలవారీగా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నామని గుర్తుచేశారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఒక్కసారి మోసపోతే ఐదేండ్లు ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేస్తే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుం దన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని నాలుగో సారి కూడా తన విజయం తద్యమన్నారు. ఈ ప్రచారంలో మిద్దెల సురేందర్‌రెడ్డి, వనం శ్రీరామ్‌రెడ్డి, చెరుకు అమరేందర్, మిద్దెల సురేష్‌రెడ్డి, పీఎం.ప్రశాంత్ రెడ్డి, శేఖర్, శంకర్, అర్జున్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సతీష్, శివ రెడ్డి, రాజు, శ్రీధర్ రెడ్డి, నరేష్, కృష్ణ, శ్రీపాల్‌గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


యాచారం : సీపీఐ(ఎం) అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతతో ఓట్లేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం

తెలంగాణను లూటీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం లూటీ చేసి, భ్రష్టు పట్టించారని కాంగ్రెస్ ఎమెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ ఆరోపించారు. శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్రెడ్డి, రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌లతో కలిసి మండలంలో బొబ్బిలిగామ, ఉబగుంట, కొమరబండ, గొల్లూర్గూడ, ముద్దెంగూడ, కేశవగూడ, షాబాద్, కుమ్మరిగూడ, గోపిగడ్డ, మల్లారెడ్డిగూడ, సంకేపల్లిగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా అనేక పథకాలు దోపిడి చేశారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ ప్రజలు విసుకుచెందారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడిందన్నారు. చేయిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేసానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, జయమ్మవెంకట్రెడ్డి, అశోక్, మల్లేష్, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్, నాయకులు తమ్మలి రవీందర్, పెంటారెడ్డి, పీసరి వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, రాహులు గుప్తా, యాదయ్య, సుభాష్, చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, ఆయా గ్రామాల పార్టీ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ

- కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి



నవతెలంగాణ-చందానగర్

బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, శేరిలింగంపల్లిలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట, వికర్ సేక్షన్ కాలనీల్లో పార్టీ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొడుతుందన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గాంధీ మరోసారి భారీ మెజార్టీతో విజయం సాధి స్తారని దీమా వ్యక్తం చేవారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరిన ముస్లిం సోదరులు



నవతెలంగాణ కుల్కచర్ల

కుల్కచర్ల మండలం కుల్కచర్ల, బండవెల్కిచర్ల, ఇప్పాయిపల్లి, కుస్మ సముద్రం, చౌడపూర్, కన్మన్ కాల్వ, అంతారం, ముజాహిద్ పూర్, పుట్ట పహడ్ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు శుక్రవారం పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మహేష్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని ముస్లిం సోదరులకు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్యగౌడ్, రుక్మద్దీన్, జాఫర్ పాల్గొన్నారు.

దళితులను గుర్తించిన కేసీఆర్‌కు ధన్యవాదలు

- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కోట్‌పల్లి

వికారాబాద్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గంలో దళితులందరికీ ఒకేసారి దళిత బంధు ఇస్తానని వికారాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట ఇవ్వడంతో కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్, కరీం పూర్, జిన్నారం, తదితర గ్రామాలలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75ఏండ్లలో ప్రభుత్వం గుర్తించ లేకనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున సాయం అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు సత్యం, వైస్ ఎంపీపీ. ఉమాదేవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'నేటి రేవంత్ రెడ్డి రోడ్డుషోను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

నేడు తుర్కయంజాల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తలపెట్టనున్న రేవంత్ రెడ్డి రోడ్డుషోను విజయవంతం చేయాలని ఎల్‌బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి కోరారు. శుక్రవారం తుర్కయంజాల్ చౌరస్తాలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా సాగర్ రహదారి బొంగుళూర్ చౌరస్తా నుండి తుర్కయంజాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య నాయకులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, బిల్డర్ వెంకట్రావు, తాడిచెట్టు అశోక్‌గౌడ్, గుండా ధనరాజ్, కొత్తకుర్మ కుమార్, గుండా నర్సింహ, గౌని రాము, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దీమా వ్యక్తం చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ అసోసియేషన్ వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి స్థాయి మద్దతు గాంధీకే అని ప్రకటించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన కాలనీవాసులకు ధన్యవాదలు తెలిపారు. తనను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

70 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వైద్యాధికారిణి డాక్టర్ మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో 70 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గర్భిణుల్లో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్ బాగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, శివాని, రత్న ల త సూపర్వైజర్‌లు యాదమ్మ విజయలక్ష్మి ఏఎ న్‌ఎం సుజాత, రత్నమ్మ, గౌరీ, మైభమ్మ, జంగ మ్మ, భారతమ్మ, సుజాత, జ్యోతి, శ్రీలత హెల్త్ అ సిస్టెంట్ వెంకటయ్య, సిబ్బంది ప్రశాంత్, శ్రీని వాస్ శిరాజ్ లింగమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'బీఅర్ఎస్‌తోనే మైనారిటీలకు న్యాయం'



నవతెలంగాణ-తాండూరు

బీఅర్ఎస్‌తోనే మైనారిటీలకు న్యాయం జరిగిందని మైనారిటీ నాయకుడు రహీమ్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో ఆయన బీఅర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలు కేసీఆర్‌కు రుణపడి ఉండాలని తాండూరు అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని కొనియాడారు. వచ్చే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని గెలిపించికుంటామని అన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- మక్తగూడ సర్పంచ్ కాట్నా రాజు



నవతెలంగాణ-కొత్తూరు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని మక్తగూడ సర్పంచ్ కాట్నా రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం మక్తగూడా, పెద్దగుట్ట తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ఓటర్లకు వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రాల్లో అమలు కావడం లేదని తెలిపారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. బ్యాలెట్ పత్రంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వరుస సంఖ్య ఓటు వేసే విధానం గురించి వారు ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దయ్యాల పాండు, మాజీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నేనావత్ గోపాల్ నాయక్, గ్రంథాలయ డైరెక్టర్ రాములుగౌడ్, తదితరులు ఉన్నారు.

'బీఆర్ఎస్ పాలనను తరిమికొట్టండి'



నవతెలంగాణ చేవెళ్ల

అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే కష్టాలు తప్పవని ఎంపీటీసీ సభ్యురాలు పట్లోల్ల మమత భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని చన్‌వెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భారత్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చన్‌వెల్లి మాజీ ఉపసర్పంచ్ బార్లపల్లి బాలకృష్ణారెడ్డి, పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ రఫిక్, పి.రఘు రాంరెడ్డి, సి.భూపాల్‌రెడ్డి, పి. ఉపేందర్, పి కృష్ణారెడ్డి, పి.దీపక్ రెడ్డి, బి.జం గారెడ్డి, కే. వెంకటేష్ కే.మాణిక్య రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, సోమ ప్రవీణ్ రెడ్డి, బార్లపల్లి కార్తీక్ రెడ్డి, బర్లపల్లి మహేష్ రెడ్డి, చిరుమణి మహేందర్ రెడ్డి, సి.ఇంద్రసేన రెడ్డి, పి.శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం పార్టీ నాయ కులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు.



నవతెలంగాణ

నేటి బహిరంగ సభను జయప్రదం చేయండి

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి ఏర్పాట్ల పరిశీలన





నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధ్యాహ్నం ఆమనగల్ పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తదితరులు విచ్చేస్తున్నట్టు ఆయన చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజా ప్రతినిధులు వేల సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సభా మండపంతో పాటు హెలికాప్టర్ల కోసం ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లను పరిశీలించి, కార్యక్రమ నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాపోతు అనిల్ గౌడ్, అలీం, రాజశేఖర్, కేతావత్ హీరాసింగ్ నాయక్, సురేందర్‌రెడ్డి, సుమన్. నాజర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ పాల్గొన్నారు.

భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే..

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి యాదయ్యను గెలిపించాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనని ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని లోయపల్లి, అంబోత తండా, సత్తి తండా, కొర్ర తండా, బోడకొండ, ఎల్లమ్మ తండా, రంగాపూర్, చీదెడ్, దాతపల్లి, వెంకటేశ్వర తండ మొదలగు గ్రామాల్లో పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాగయ్య పాల్గొని మాట్లాడారు.. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యునిస్టులేనని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చ జరగాలంటే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాలన్నారు. పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మ నాయక్, మండల కార్యదర్శి నాగిళ్ళ శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కవిత, నాయకులు సిలివేరు రాజు, మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, కార్యదర్శులు వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ బొట్టు జానీ, రంగాపూర్ సర్పంచ్ డబ్బికార్ మమత అజయ్‌బాస్, ఉప సర్పంచ్ కుకుడాల జంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు లెనిన్, హాఫిజ్‌పాషా, నాయకులు జవహర్ లాల్, శ్రీను, తదితరులు ఉన్నారు.

పట్లూర్‌లో కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పట్లూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ తరపున ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం ప్రసాద్ కూతురు అనన్య, ఎంపీటీసీ స్వప్న సురేష్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, జిల్లా నాయకులు సుభాష్ యాదవ్, దివాకర్ రామేశ్వర్ పాల్గొన్నారు.

బీసీ ప్రధాని ఉన్నా బీసీలకు న్యాయం జరగలేదు

- దేశవ్యాప్తంగా 16 లక్షల ఉద్యోగాలు రాలేదు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య
- కొత్తపల్లిలో సీపీఐ(ఎం) ఎన్నికల బహిరంగ సభ



నవతెలంగాణ-యాచారం

దేశంలో బీసీ ప్రధాని నరేంద్ర మోడీ అని చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ వీరయ్య అన్నారు. శుక్రవారం రాత్రి యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య తరపున సభ నిర్వహించారు. ఈ సభకు పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్య, పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మరోసారి బీజేపీనిగెలిపిస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని విమర్శిం చారు. ఇప్పటివరకు దేశంలో 16 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. గత పదేండ్లుగా అధికారంలో ఉండి కూడా ఇవ్వని బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఎలా భర్తీ చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవాడికి న్యాయం చేయలేదన్నారు. అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, ఆ విషయాలను నెరవేర్చకుండా తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని విమర్శించారు. అందుకే ప్రజలంతా తెలంగాణ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని ప్రజలంతా వెయ్యి కన్నులతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముదిగొండలో భూ పోరాటంలో భాగంగా ఏడు మంది ఎర్రజెండా బిడ్డలను కాల్చి చంపిందని గుర్తు చేశారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ముందుకు వస్తుందని, ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోట్లకు పడిగేత్తారని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. వీరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇబ్రహీంపట్నం ప్రజలంతా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలని పిలపునిచ్చారు. పేదల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.భూపాల్, జయలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్, జగదీశ్, పి.అంజయ్య, కవిత, మండల కమిటీ సభ్యులు, సర్పంచ్ దంతుక పెద్దయ్య, ఆలంపల్లి జంగయ్య కావలి జగన్, అమీర్‌పేట మల్లేష్ పాల్గొన్నారు.



డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించండి

- ప్రతి దళిత కుటుంబానికీ దళిత బంధు
- నేరుగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- సబితఆనంద్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మెతుకు సబితఆనంద్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని సబిత ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మెతుకు సబిత ఆనంద్ కోరారు. శుక్రవారం వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్ని కల ప్రచారాన్ని నిర్వహించి నమూనా ఈవీఎం బ్యాలెట్ చూయిస్తూ ఒకటో నంబర్‌పై ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలకు ఉన్నత స్థానం కల్పించినట్టు తెలిపారు. గర్భిణులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాడని చెప్పారు. పేదలకు, వృద్ధులకు పింఛన్లు అందించి ఆదుకుంటున్నాడని తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ దేశానికి ఆదర్శం అన్నారు. భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించారన్నారు. గతంలో లాగా బిందెలు పట్టుకుని బయటకు వెళ్లే పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనతే కేసీఆర్‌దే అన్నారు. వికారాబాద్ నియోజకవర్గం మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వికారాబాద్ జిల్లాతోపాటు మెడికల్ కాలేజీ వచ్చిందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా మెతుకు ఆనంద్ ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఈ సారి మెతుకు ఆనంద్ గెలిస్తే.. నియోజకవర్గ దళితబంధు అమలు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగాయ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, బి.రవీందర్, వై.హను మంతు, ఎండి గఫార్, పి.నర్సింలు, టి.గోపాల్, భీమయ్య, హనుమంత్‌రెడ్డి, నరేష్, మల్లేశం, చిడిగిద్ద చంద్రం, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.







సీపీఐ(ఎం)కు ఓటేసి ప్రజా పోరాటాలను బలపర్చాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయండి
- పి.యాదయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- పోల్కంపల్లి, ఏన్గల్‌గూడలో ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సీపీఐ(ఎం)కు ఓటేసి ప్రజా పోరాటాలను బలపర్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి, ఏన్గల్‌గూడలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలను దోచుకుతినే విధానాలనే అవలంభిస్తాయని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పథకాల ఆశలు చూపి ప్రజలను నట్టేట ముచ్చు తాయన్నారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడు తుందని చెప్పారు. పదవి ఉన్నా లేకున్నా నిస్వార్థంగా సేవ చేస్తుందన్నారు. ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. యాదయ్యని అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రుద్రకుమార్, మండల నాయకులు పి.జగన్, సీహెచ్ నర్సింహ, అమనగంటి నర్సింహ, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సార్ల బాలయ్య, నాయకులు గూడెం నర్సింహ, వర్కాల శివ, కట్టెల నర్సింహ, దోర్నాల రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదు

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అబద్దాల మోసపూరిత వాగ్దానాలతో కాలం గడుపుతున్న బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్‌కి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు



చేస్తామన్నారు. పలువురు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.

- సుంకిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నియోజకవర్గంలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దళిత బాంధవుడు కేసీఆర్

- ఎంపీటీసీ బందయ్య



నవతెలంగాణ-కోట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి దళిత బాంధవుడు అని జిన్నారం ఎంపీటీసీ బందయ్య అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న దళితులందరికీ ఒకేసారి దళిత బంధు ఇస్తాననడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మై బల్లి, నాయకులు పురుషోత్తం, వీరేశం, వంశీ, మాణిక్ రెడ్డి, నర్సింలు శీలార్, గోపాల్, రాజు, శ్రీనివాస్, గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

హస్తం గుర్తుకు ఓటేసి మల్‌రెడ్డిని గెలిపించాలి

- మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీను నాయక్



నవతెలంగాణ-యాచారం

ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీను నాయక్ కోరారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని నక్క గుట్ట తండాలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రంగారెడ్డికి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ ఎకోడ్రిఫ్ట్ 350ని ప్యూర్ ఈవీ విడుదల

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్యూర్ ఈవీ తమ కొత్త ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ వేరియంట్ ఎకోడ్రిఫ్ట్ 350ని లాంచ్ చేసింది. దీని రేంజ్ 171 కిలోమీటర్లు. ఎకోడ్రిఫ్ట్ 350 కమ్యూటర్ సెగ్మెంట్‌లో అత్యంత సుదూర-శ్రేణి ఇ-మోటార్‌సైకిల్‌గా నిలిచింది. ఇది భారతీయ రోడ్ల కోసం రైడర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన లక్షణాలు కలిగి ఉందని నిర్వాహకులు తెలిపారు. ఒకే ఛార్జ్‌తో 171 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని, ప్రతి రోజు ఎక్కువగా ప్రయాణించే వినియోగదారులకు ఇది ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. రూ. 7,000 కంటే ఎక్కువ మొత్తంలో నెలవారీ పొదుపు కోసం చూస్తున్న వినియోగదారులకు ఎకోడ్రిఫ్ట్ 350 సరిపోతుంది. ఈ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 3.5 కేడబ్ల్యూహెచ్ లి-అయాన్ బ్యాటరీ, 3 కేడబ్ల్యు పవర్ ట్రెయిన్‌తో 6 ఎంసీయూలతో అనుసంధానం కలిగి ఉంది. ఇది స్మార్ట్ ఫోన్ కంటే ఎక్కువ ప్రాసెసింగ్ శక్తిని అందిస్తుంది. 40 ఎన్ఎం టార్క్‌తో 75కేఎంపీహెచ్ గరిష్ఠ వేగాన్ని అందుకుంటుంది. మూడు విభిన్న మోడ్‌లలో కలదు. ఎకోడ్రిఫ్ట్ 350 రైడర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది. రివర్స్ మోడ్, కోస్టింగ్ రీజెన్, హిల్ స్టార్ట్ అసిస్ట్ నుంచి డౌన్ హిల్ అసిస్ట్, పార్కింగ్ అసిస్ట్ వరకు, ఇది సగటు 2డబ్ల్యు ఐసీఈ వెహికల్ నుంచి వేరు చేయడానికి సహాయపడుతుంది. వెహికల్ స్టార్ట్ ఏఐ, స్టేట్ ఆఫ్ ఛార్జ్ (ఎస్ఓసీ), స్టేట్ ఆఫ్ హెల్త్ (ఎస్ఓహెచ్) బ్యాటరీ లైఫ్‌ను నిర్ధారించడంలో ప్రధాన దశను తీసుకుంటుంది. ఎకోడ్రిఫ్ట్ 350 రూ. 1,29,999 ధరతో మార్కెట్‌లోకి వస్తుంది. నెలకు రూ. నాలుగు వేల నుంచి సులభమైన ఈఎంఐ కలదు. డబ్బు మరియు పర్యావరణ అనుకూలతను కోరుకునే వారికి ఇది ఒక ఎంపిక అవుతుంది. ఎకోడ్రిఫ్ట్ 350 100కి పైగా ఉన్న ప్యూర్ డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది.

ఈ సందర్భంగా ప్యూర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోహిత్ వదేరా మాట్లాడుతూ ప్యూర్ ఈవీ భారతదేశంలోని ప్రజలకు వాస్తవిక, స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ అందించడానికి కట్టుబడి ఉన్నారు. మా విశ్వసనీయ వినియోగదారులకు విలువైన ఉత్పత్తులను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. 110 సీసీ సెగ్మెంట్‌లో విశ్వసనీయ, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో భారతదేశం ప్రయాణించే మార్గాన్ని ఇది పునర్నిర్వచించగలదని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి



- మంచి రెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-మంచాల



కారు గుర్తుకు ఓటేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని మంచి రెడ్డి మౌనిక ప్రశాంత్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని నోముల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, నాయకులు చింతకింది చక్రపాణి, సర్పంచ్ పల్లాటి బాల్ రాజ్, ఉప సర్పంచ్ దూసరి లావణ్య చెన్నయ్యగౌడ్, ఎంపీపీ జటోత్ నర్మద లచ్చిరాం, మాజీ సర్పంచ్ దండేటికార్ మేఘ రవి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల ప్రభాకర్, నోముల గ్రామ అధ్యక్షులు బత్తుల కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట హనుమంతు, యువజన విభాగం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి చింతకింది వీరేష్, తదితరులు ఉన్నారు.

శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో మంచిరెడ్డి మౌనికరెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలోని శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోడల్ మౌనికరెడ్డి తన మామ గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన మామ భారీ మెజార్టీతో గెలవాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసినట్టు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య, సీనియర్ నాయకులు పాశం రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్వీ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, నాయకులు పొట్టి శ్రీనివాస్, తులసిగారి నరేష్, నర్సింహాగౌడ్, గూడూరి వెంకటేష్, దర్శన్, శ్రీకాంత్, అశోక్, మహిళా నాయకులు గజ్జెల లక్ష్మి, పప్పీ పాల్గొన్నారు.



అభినవ సాహు మహారాజు వల్లే కేసీఆర్ సంస్కరణలు

- తెలంగాణ రాష్ట్రంలో విప్లవాత్మక సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు రాజరత్నం



నవతెలంగాణ-కొడంగల్

సాహు మహారాజ్ సంస్కరణలు ఏ విధంగా తీసుకువచ్చాడో తెలంగాణ రాష్ట్రంలో కూడా కేసీఆర్ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తీసుకువచ్చి బూతో నా భవిష్యత్తు అనే విధంగా సంక్షేమ పథకాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు రాజరత్నం అన్నారు, శుక్రవారం కొడంగల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కర్నాటక రాష్ట్రంలో ఏదో జరుగుతుందని చెప్పడం అబూత కల్పన అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు బీఆర్ఎస్ అరవై పథకాలలో భాగమే అన్నారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కొడంగల్ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, యు. రమేష్ బాబు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారం

- వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి
- జనం రాని రోడ్డు షోలు ఎందుకో..?
- కో ఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్

నవతెలంగాణ-గండిపేట్



ఓటమి గుబులుతో (భయంతో) కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని నార్సింగి కో-ఆప్షన్ సభ్యులు వల్కె ప్రశాంత్‌యాదవ్ అన్నారు. శుక్రవారం గండిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. గండిపేటలో కాంగ్రెస్‌కు దరణ కరువైందన్నారు. దాంతో వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థి రోడ్ షోలో అసత్య ప్రచారం చేయడం దారుణమన్నారు. ఓటమి భయంతోనే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసే హక్కు అందరికీ ఉందని, వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి తప్పదని అన్నారు.

బండ్లగూడలో కాంగ్రెస్‌ను ఖాళీ చేయాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడలో కాంగ్రెస్‌ను ఖాళీ చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. బండ్లగూడలో కాంగ్రెస్‌కు ప్రచారం చేయడానికి కార్యకర్తలు కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఛైర్మన్ రాందాస్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు గోపాల్, సందీప్, సుందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రచారం

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రచారం జోరుగా సాగుతోంది. వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో ఆయన శుక్రవారం ప్రచారం చేపట్టారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో గడ్డం ప్రసాద్ కుమార్ తనయ అనన్య ప్రచారం నిర్వహించారు. ఆమెకు పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.













ప్రకాష్‌గౌడ్ గెలుపునకు తిరుగు లేదు

- మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా
- వార్డుల్లో జోరందుకున్న ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ గడ్డ.. ప్రకాషన్న అడ్డ అని, ఆయన గెలుపునకు తిరుగులేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. శుక్రవారం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలో బూత్ స్థాయితో పాటు వార్డుల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. నార్సింగి, మంచిరేవుల, ఖానాపూర్, గండిపేట్, వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఎలాంటి ఆదరణ లేదన్నారు. బీఆర్ఎస్ తప్పకుండా మళ్లీ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహా, వైస్ ఛైర్మెన్లు వెంకటేష్‌యాదవ్, మేకల ప్రవీన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఛైర్మెన్లు రేఖాయాదగిరి, మహిళ అధ్యక్షురాలు పత్తి శోభరాణి, ఉపాధ్యక్షులు పత్తి రాజు, బ్యాగరి విష్ణువర్ధన్, తోలుకట్ట కృష్ణ, పొన్న రమేష్, డైరెక్టర్లు వేణు గోపాల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, రాజుకుమార్, నాయకులు పర్వేద రాజు, ముక్తార్ పాషా, కౌన్సిలర్లు కె.ఉషారాణి, అరుణజ్యోతి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి ప్రచారంలోముక్తార్ పాషా.



ప్రచారంలో పాల్గొన్న నర్సింహా, మహిళా అధ్యక్షురాలు పత్తి శోభరాణి, ఉపాధ్యక్షులు పత్తి రాజు



మంచిరేవులలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.



వట్టినాగులపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బ్యాగరి విష్ణువర్ధన్.



ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న తొలుకట్ట కృష్ణ



నార్సింగిలో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ ఉషారాణి.



ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, పాల్గొన్న నాయకులు

శాంతి భద్రతలలో తెలంగాణ నెంబర్ వన్



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్
- అందుకే తెలంగాణలో పెట్టుబడులని వ్యాఖ్య
- శంషాబాద్‌లో రోడ్ షోకు ఘన స్వాగతం పలికిన మహిళలు

నవతెలంగాణ-శంషాబాద్

సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యల వల్ల రాష్ట్రం శాంతిభద్రతలతో ప్రశాంతంగా ఉందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పెద్ద తూప్రా, పెద్ద తూప్రా, ముచ్చింతల్, పాలమాకుల, మదనపల్లి పాత తండా, పిల్లోనిగూడ, జూకల్, పెద్ద షాపూర్ గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అడుగడుగున జన ప్రభంజనం కనిపించింది. మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కారణంగా సామరస్య స్నేహపూరిత వాతావరణం ఏర్పడిందన్నారు. దీంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్న కారణంగా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలన కాలంలో ఒక్క మత ఘర్షణ జరగలేదన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చ గొడుతున్న మతోన్మాద బీజేపీని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మద్దని కోరారు. పరిపాలన చేతగాని కాంగ్రెస్‌ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బీఆర్ఎస్‌ని అధికారంలో మళ్లీ కొనసాగించేందుకు కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలమాకుల గ్రామంతో పాటు అన్ని గ్రామాల్లో చేయాల్సిన పనులన్నీ పూర్తి చేశామన్నారు. అయితే అక్కడక్కడ కొన్ని పనులు మిగిలిపోయాయని రానున్న ప్రభుత్వంలో పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పాలమాకుల ఎంపీటీసీలు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్.. ఇక్కడ ఇద్దరు ఎంపీటీసీలు ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ మాత్రం ప్రతిపక్షాల చేతిలో ఉందన్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడిన మాట వాస్తవమేనన్నారు. అయితే ఎంపీటీసీలుగా రెండు కోట్ల రూపాయలతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తా, ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్విరాజుముదిరాజ్, వైస్ ఎంపీపీ నీలం మోహన్, ఎంపిటిసిలు కే.సరితరవీందర్, గుడాల ఇందిరా కృష్ణగౌడ్, పూసలపాటి యాదయ్య, సర్పంచులు వట్టెల సతీష్ యాదవ్, దేవిక జగన్, దేవరకొండ రమేష్, రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు కే. శ్రవణ్ కుమార్ గౌడ్, బొమ్మ దవణాకర్‌గౌడ్, రామ్నాథ్, పార్టీ మండల అధ్యక్షులు కే. చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, అశోక్ యాదవ్, మంచాల రవి, జుర్కి రమేష్, సందనవెల్లి శ్రీనివాస్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాజ్ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు తాజ్ బాబా కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ పార్టీ అధినేత విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థిని సాక్షి ఎంపిక

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండలం జినుగుర్తి గేటు సమీపంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని. వి సాక్షి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 16వ తేదీన కీసరగుట్టలో పోటీల్లో పాల్గొన్న ఆమె గెలుపొంది రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతమ్మ, ఉపాధ్యాయులు మంజుల, అనురాధ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్‌తో మళ్లీ ఆగోస వద్దు

- వికారాబాద్‌లో కారు గుర్తు గెలిస్తే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్
- పంచలింగాల్‌లో శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





నవతెలంగాణ-మర్పల్లి

50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతన్నలు భార్యా పిల్లలను వదిలి రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా పొలం వద్ద జాగరణ చేసే వారని నేడు కేసీఆర్ ప్రభుత్వ హాయంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో రైతన్నట్టు ఇంటినుంచి సెల్ ఫోన్‌తో ఆన్ ఆఫ్ సిస్టం ద్వారా పొలానికి నీరు అందిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పంచలింగాల్ గ్రామంలో ఎమ్మెల్యే ఆనంద్‌కు బీఆర్ఎస్ నాయకుడు శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధూంధాంగా ర్యాలీ నిర్వహించి పూల వర్షం కురిపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఉత్సాహంగా డీజే ముందు చిందు లేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాటా ్లడుతూ తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హు లైన ప్రతి మహిళకూ పింఛన్ దారులతో సంబంధం లేకుండా రూ.3 వేలు, 4 వందలకే గ్యాస్ సిలిం డర్ ఇస్తామన్నారు. పంట పెట్టుబడికి ఏడాదికి ఎకరాకు రూ.10 వేలకు బదులుగా రూ. 16 వేలు ఇస్తామన్నారు. ప్రస్తుతం అభివృద్ధిలో ఉన్నామని కారు గుర్తుకు ఓటేసి మళ్లీ తెలంగాణ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి జరుగు తుందన్నారు. పెద్ద నాయ కులు పైరవికారులతో సంబంధం లేకుండా కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్కరూ నేరుగా కలిసి తనతో మాట్లాడవచ్చని ఆయన కార్యకర్తలకు సూచించారు. ప్రజల కంటే గొప్ప ఎవరు కాదనీ ప్రజలు మెచ్చని నాయకుడు గాలిలో కొట్టుకు పోతారని అన్నారు. కార్యకర్తలు నాయకులు ఎవరికీ భయపడొద్దనీ, వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల పురం అధ్యక్షుడు మల్లేశం, నాయకులు రమేష్, అశోక్, గోపాల్ రెడ్డి ,అంజయ్య గౌడ్, గఫార్, డాక్టర్ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు అశోక్ మల్లేశం మహేందర్, నరేష్‌గౌడ్, ప్రవీణ్ యాదవ్, రాందాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులంతా మరోసారి అండగా నిలబడాలి



క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో 50 ఏండ్లుగా సాధించలేని అభివృద్ధి కార్యక్రమాలను మీ బిడ్డగా నేను రోహిత్ రెడ్డిని సాధించానని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి పట్టణ కేంద్రంలోని వెంకోబార్ గార్డెన్ లో క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలోని క్రైస్తవ సోదరులతో తనకు ఆత్మీ యబంధం ఉందన్నారు. తనకంటే ముందు ఉన్న ఎమ్మెల్యేలు ఎవ్వరూ కూడా క్రైస్తవులకు ఇంత దగ్గరగా లేరని అన్నారు. తాండూరు క్రైస్తవు సోదరులకు ఐదేండ్లుగా అన్నీ విధాలుగా అండగా ఉన్నానని తెలిపారు. మీ అందరి ధైర్యం.. మద్దతుతోనే క్రితం ఎన్నికలలో తాను గెలిచాననీ గర్వంగా చెప్పడానికి భయపడనన్నారు. తాండూరులో ఇప్పటి వరకూ ప్రీక్రిస్మస్ వేడుకలను నిర్వహించలేదనీ, కేవలం పైలెట్ రోహిత్ రెడ్డి మాత్రమే ధైర్యంగా ప్రీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కూడా ఈ సాంప్రదాయాన్ని కొన సాగిస్తున్నానని చెప్పారు. క్రిష్టియన్ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు అయ్యాయనీ, మరో రూ.50 లక్షలు విడుదల చేస్తానన్నారు. వచ్చే ఏడాది ప్రీ క్రిస్మస్ వేడుకలను క్రిష్టియన్ భవన్‌లో జరుపు కుందామన్నారు. అప్పటిలోగా క్రిష్టియన్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తానన్నారు. రాజకీయ రంగంలో తనను క్రిష్టియన్ నేతలు ప్రోత్స హిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో తనకు కేటాయించిన కో-ఆప్షన్ పోస్ట్ క్రిష్టియన్‌కు కేటాయించానని చెప్పారు. తన వెంట ఉండే విజయ్..డేవిడ్..హేమంత్ లాంటి వారికి ఖచ్చితంగా మంచి భవిష్యత్‌ను కల్పిస్తానన్నారు. 'ఎన్నికలు వచ్చాయి.. తాండూరు క్రైస్తవ సోదరులు మరోసారి నాకు అండగా ఉండాలని' విజ్ఞప్తి చేశారు. తాండూరులో జరుగుతున్న అభివృద్ధిని చూడండి, మరింతగా అభివద్ధి చెందాలంటే మీరంతా తనకు అండగా నిలబడాలని కోరారు. 'తాండూరు అభివృద్ధిని అడ్డుకునే కుట్ర జరుగుతోందనీ, ఈ కుట్రను నా తాండూరు క్రైస్తవ సోదరులు అడ్డుకోవాలని ' కోరారు. నేను తాండూరు బిడ్డను.. తాండూరు ప్రజలకు సేవా చేయాలనీ ఉంది. అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంది. మరోసారి నా తాండూరు క్రైస్తవ సోదరులకు తనను ఆశీర్వదించాలని రోహిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30న పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో ప్రమాణం చేస్తున్న జడ్పీటీసీ

దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా : జడ్పీటీసీ నాగిరెడ్డి

నవతెలంగాణ-దోమ

మండలంలోని దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని శుక్రవారం ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో జడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. ఈ నెల 22న సీఎం కేసీఆర్ దాదాపూర్ గ్రామాన్ని మండల కేంద్రం చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం దిర్సంపల్లి గ్రామ ప్రధాన రోడ్డుపై గ్రామస్తులు ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి, జడ్పిటిసి నాగిరెడ్డికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలు కావడంతో ఓటర్లు ఎక్కడ చేయి జారిపోతారని జడ్పీటీసీ నాగిరెడ్డి కూడా జరిగిందేదో జరిగిపోయిందనీ, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కాళ్లు మొక్కి అయినా దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజల సమక్షంలో జడ్పీటీసీ నాగిరెడ్డి ప్రమాణం చేశారు.

'దోమలో మరో రెండు మండలాలు'

దోమ మండలంలో 36 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మరో నూతన మండలం ఏర్పడితే సరిపోతుంది. కానీ మొన్న సీఎం కేసీఆర్ పరిగి పట్టణ సభలో దాదాపూర్ మండలం చేస్తామని హామీనిచ్చారు. నిన్ననేమో జడ్పీటీసీ నాగిరెడ్డి దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తానని హనుమాన్ ఆలయంలో ప్రమాణం చేశారు. రాజకీయ నాయకులు పూటకో మాట మాట్లా డితే అటు దాదాపూర్ గ్రామస్తులు, ఇటు దిర్సంపల్లి గ్రామస్తులు అయోమ యానికి గురవుతున్నారు. నాయకులు రెండు గ్రామాలను మండల కేంద్రంగా చేస్తామని హామీనిచ్చారు. ఎ గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తారో అని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి కొంతమంది ఎన్నికల జుమ్మికిలో భాగమేనని చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ అభివృద్ధి గాంధీతోనే సాధ్యం

మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుఖవంతమైన ప్రయాణాన్ని చేసేందుకు బస్తీలో, కాలనీలో మెరుగైన సీసీ రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థను అన్ని విధాల అభివృద్ధి చేసినట్టు చెప్పారు. ప్రజల సంక్షేమానికి నిరతంరం కృషి చేస్తూ, అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు అరికెపూడి గాంధీ అని అన్నారు. భారీ మెజార్టీతో శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు.

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడపురుగు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్



నవతెలంగాణ-షాద్ నగర్

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడపురుగుని కాంగ్రెస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విమర్శించారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, రంగంపల్లి, మొగలిగిద్ద, బూర్గుల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీం లను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆయన కుటుంబం రాష్ట్రాన్ని ఆగం చేసిందని, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని కొల్లగొట్టిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు వెంకట్రాంరెడ్డి, విశాలశ్రావణ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీశైలం, నాయకులు బుడ్డ నరసింహ, శ్రీశైలం, రాజు, గున్న భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

- కాంగ్రెస్‌ను నమ్మితే కరెంటు కోతలే..
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

అభివృద్ధి సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని మహబూబ్ నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి షాదనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ ప్రజలను కోరారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలిజర్ల, దూసకల్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని, మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని అభివృద్ధి సంక్షేమానికే పట్టం కట్టాలని కాంగ్రెస్ ను నమ్మితే కరెంటు కోతలు కన్నీటి కష్టాలు తప్పవన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే మొదటిస్థానంలో నిలిపారని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి అధికారం కట్టబెడితే అభివృద్ధి తిరోగమనమవుతుందని, అవినీతి అక్రమాలు రాజ్యమేలుతాయని అన్నారు. ప్రతి ఇంటికి ప్రగతి ఫలాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇద్దరు మాజీ మంత్రులను ఓడించి గెలిచిన ఆనంద్ అసెంబ్లీలో సత్తా చాటారు

- మళ్లీ భారీ మెజార్టీతో ఆనంద్‌ను గెలిపిస్తాం
- సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్
- అందరికీ దళిత బంధుతో పట్లూర్ కోట్, మర్పల్లిలో కేసీఆర్ చిత్రపటానికీ క్షీరాభిషేకం

నవతెలంగాణ-మర్పల్లి

రాజకీయ అనుభవం లేకున్నా మొట్టమొదటిసారే ఇద్దరు మాజీ మంత్రులను ఓడించి అసెంబ్లీలో వికారాబాద్ సత్తా చాటిన డాక్టర్ మెతుకు ఆనంద్‌నే మళ్లీ రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని పట్లూర్ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ అన్నారు, వికారాబాద్ నియోజకవర్గానికి ఒకే విడతలో దళితబంధు ప్రకటించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పట్లూర్, కోట్ మర్పల్లిలో సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్యల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటిసారి ఇద్దరు మాజీ మంత్రులతో పోటీపడి గెలిచిన ఆనంద్ అసెంబ్లీలో వికారాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం గలమెత్తి సత్తా చాటారనీ బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందినందున మళ్లీ రెండవసారి ఆనందునే భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారన్నారు. గతంలో పట్లూరు గ్రామంలో 784 మెజార్టీ ఇచ్చామని ఈసారి వెయ్యికి పైగా మెజార్టీ ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ సహకారంతో 80లక్షల రూపాయల నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని గ్రామాల్లో మురుగు కాలువలు, సీసీరోడ్లుతో పాటు, పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేసుకున్నామని, పాడుబడ్డ 12 పాతబావులను పూడ్చివేసి 3 వందల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ గురించి కొందరు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అది సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అండదండలతో ఎమ్మెల్యే ఆనంద్ నియోజకవర్గంలోని 132 గ్రామాల్లో మీతో నేను కార్యక్రమాన్ని నిర్వహించి నాయకుల సమన్వయంతో పార్టీ,గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు అన్నారు. శిథిలావస్థలో ఉన్న మందిరాలను కులమతాలకతీతంగా అందరి సహకారంతో పునర్నిర్మాణం చేసుకున్నామని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో ఎమ్మెల్యే ఆనంద్ కె భారీ మెజార్టీ దక్కడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్, రవి, మోహన్, కోట్ మర్పల్లిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రఘుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, తైసిన్, జైహింద్ రెడ్డి, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.











ఎన్నికల్లో ‘ కారు’ ప్రభంజనం సృష్టిస్తుంది

- బీఆర్ఎస్ నాయకుల ధీమా

నవతెలంగాణ-శంషాబాద్

ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, కుయుక్తులు చేసినా తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కారు ప్రభంజనం సృష్టించబోతున్నదని సుల్తాన్ పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలుగని ప్రభాకర్ గౌడ్ జి. మల్లికార్జున్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్ని, మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఏ గ్రామంలోకి వెళ్లినా కారు గుర్తుకే ఓటేస్తామని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాహాటంగా చెప్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పదేండ్లుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయన్నారు. అందువల్లనే వారు కారును గెలిపించడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాజేంద్రనగర్ గడ్డపై మూడుసార్లు హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానానికి రూ.99999 ల చందా

- ఘనంగా రణ్వీత్‌రాం జన్మదిన వేడుకలు
- రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బసగళ్ల వినీత కరుణాకర్ గౌడ్



నవతెలంగాణ-మొయినాబాద్

రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బసగళ్ల వినీత కరుణాకర్ గౌడ్ పెద్ద కుమారుడు రణ్వీత్ రామ్ జన్మదిన సందర్భంగా చందానగర్ గ్రామంలోని అయ్యప్ప స్వామి సన్నిధానం ఏర్పాటుకు 99999 రూపాయల అందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందా నగర గురు స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్లు విడుదలలో బీఆర్ఎస్ విఫలం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రభుత్వ పథకాల్లో పార్టీ కార్యకర్తలకు లబ్ది



నవతెలంగాణ-యాచారం

ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. యాచారం మండలానికి చెందిన దళితబంధు లబ్దిదారుడు మస్కు రమేష్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంధర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ పథకాలను కేవలం పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ది చేకూర్చిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు చేపడుతుందని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీచ్యా నాయక్, మంకాల దాసు, గౌస్, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాషా, పాల్గొన్నారు.

యాచారం: మండల పరిధిలోని మాల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్, గాలయ్య, తిరుమలేష్, జంగయ్య, గోపాల్, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అట్టహాసంగా వినాయక కన్వెన్షన్ ప్రారంభోత్సవ వేడుకలు





వినాయక కన్వెన్షన్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో వినాయక కన్వెన్షన్ ప్రారంభోత్సవం వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు పోతురాజుల నృత్యాలు చూపురునలు అలరించాయి. బోనాలు పోతురాజుల ఆటాపాటలతో వినాయక కన్వెన్షన్ హాల్ నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని పాత కుంట ఆదర్శనగర్‌లో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ నూతనంగా నిర్మించిన వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో శుక్రవారం రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గంలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.